హైకోర్టు బార్ అసోసియేషన్ కార్యదర్శిగా రాము

రాములును బొకేతో అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 29 : తెలకపల్లికి చెందిన పసు పులు రాము హైకోర్టు బార్ అసో సియేషన్‌కు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా శనివారం ఎంపికయ్యారు. పసుపుల రాము తెలంగాణ ఉద్యమ సమయంలో జేఏసీ నాయకుడిగా చురుకైన పాత్ర పోషించారు. ఆ తర్వాత న్యాయవాద విద్యను పూర్తి చేసి తెలంగాణ హైకోర్టులో న్యాయవాద వృత్తిని చేపట్టారు. రాము తండ్రి చింతల్ హైకోర్టు బార్ కౌన్సిల్ విభాగంలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా 2002 మెజార్టీతో విజయం సాధించారు. ఈ క్రమంలో ఆయనను హైకోర్టు బార్ అసో సియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా నియమించారు.

అభినందించిన మాజీ ఎమ్మెల్యే

తెలకపల్లి గ్రామానికిచెందిన రాము హైకోర్టు అడ్వకేట్‌గా విధులు నిర్వహిస్తూ బార్‌అసో సియేషన్ ఎన్నికల్లో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ఎన్నికైనందు న రాముని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిలో ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు. ఆయనవెంట తెలకపల్లి మాజీ జెడ్పీటీసీ నరేందర్‌రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ సామలముఖేశ్ ఉన్నారు. అదేవి ధంగా రాము మిత్రు లైన జిలాని శేఖర్, ప్రచేతన్, రాజు, వేముల వెంకటేశ్, మాకం మోహన్, తెలకపల్లి గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాముకు అభినందనలు తెలియజేశారు.

రాజీవ్ యువవికాసానికి 800 దరఖాస్తులు

- **సర్వర్‌డౌన్‌తో ఆందోళన**

కోడేరు మార్చి 29 : ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కోసం ఆర్థికసాయం అందించడానికి దర ఖాస్తులు స్వీకరిస్తుండటంతో యువతీ, యువకులు విరివిగా దరఖాస్తులు చేస్తున్నారు. శనివారం నాటికి మండలంలో 800 దరఖాస్తులు వచ్చాయి. అయితే సర్వర్ డౌన్ కావడంతో ఒక్క దరఖాస్తు కూడా కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు అధికారులు జారీ చేయక పోవడంతో దరఖాస్తుదారులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయానికి భూమిలు ఇతరత్రా పనుల కోసం వచ్చే వాళ్లు కొందరైతే ఈ పథకం కోసం దరఖాస్తులు చేసుకునే వారిసంఖ్య అధికంగా ఉన్నది. ఈ పథకం కోసం దరఖాస్తులు చేసే చివరి గడువు వచ్చే ఏప్రిల్‌నెల 5వ తేదీని ప్రభుత్వం గడువుగా ప్రకటించింది. గడువులోపు దరఖాస్తులు చేయాల్సి ఉన్న, ఇప్పటివరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 800 మంది దరఖాస్తులు చేసుకోగా ఒక్క దర ఖాస్తుకు కూడా కులం ఆదాయం ధ్రువీకరణ పత్రం అధికారులు జారీ చేయలేదు. దీంతో నిరు ద్యో గులు మండి పడుతున్నారు. ఈ పథకం అమలుకోసం తప్పనిసరిగా కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జతపర్చాల్సి ఉండటంతో కుల, ఆదాయ పత్రాలు పొందిన వారు మీసేవా కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా సందడి చేస్తున్నారు. మీసేవ కేంద్రాలలో ప్రక్రియ ముగిసిన అనంతరం తాసీల్దార్ కార్యాలయానికి చేరుతుంది. డీటీ ఆతరువాత తాసీల్దార్ సంతకం చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఆన్‌లైన్ సమస్య ప్రారంభమ వుతుంది. మిగతా పనులను పక్కకు పెట్టి కేవలం కుల, ఆదాయ పత్రాల కోసం సమయం అంతా గడిచి పోతున్నదని తాసీల్దార్ విజ య్‌కుమార్ అంటున్నారు. సర్వర్ పని చేయకపోవడంతో దర ఖాస్తులు పరి శ్కారానికి నోచుకోవడం లేదని దీంతో ఇంతకు ఈ పథకానికి తాము ధర ఖాస్తులు చేసుకుంటామా లేదా అనే సందేహం కలు గతున్నదని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు.

జిల్లా ఉన్నతా ధికారులు చొరవ తీసుకొని సర్వర్ సక్రమంగా పనిచేసే విధంగా సత్వరచర్యలు చేప ట్టాలని మండలప్రజలు కోరుతున్నారు.

మహనీయుల జాతర పోస్టర్ ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 29 : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నిర్వహించనున్నట్లు మహనీయుల జాతర పోస్టర్‌ను జగ్జీవన్‌రావు భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న మాట్లాడుతూ నూటికీ 93శాతంగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా మహనీయుల జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపీ నేషనల్ కో ఆర్డినేటర్ రాంజీగౌతమ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్‌లు బీసమోళ్ల యోసెఫ్, పృథ్వీరాజ్‌లు, జిల్లా అధ్యక్షుడు బోనాసిరాంచంర్, అడ్వకేట్ జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా ప్రజలకు, డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
SVS హాస్పిటల్
SVS GROUP OF INSTITUTIONS
MAHABUBNAGAR వారి
శ్రీ విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం
తేది: 31-3-2025 (సోమవారం) నుండి తేది: 8-4-2025 (మంగళవారం) వరకు
జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, కాన్పులు మరియు స్త్రీల వ్యాధులు, చిన్న పిల్లలకు సంబంధించిన వ్యాధులు, కంటి సమస్యలు, చెవి, ముక్కు, గొంతు సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులు, మానసిక వ్యాధులు మరియు కీళ్లు, ఎముకలకు సంబంధించిన సమస్యలున్న వారికి ఉచిత బెడ్ సౌకర్యం కలిగించి రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయబడును.
గమనిక: ఆరోగ్యశ్రీ వర్తించనివారికి శస్త్రచికిత్సలలో 50% రాయితీ ఇవ్వబడును.
వివరాలకు: 6303444232 , 7893888529

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SPOKEN ENGLISH
★ Spoken English for VIPS at Home (Political Leaders / Officers / Business persons) కేవలం 15 రోజుల్లోనే (రోజు 2 గంటలు) మీ ఇంటికే వచ్చిఈజీగా ఇంగ్లీష్‌లో ఎలా మాట్లాడాలో నేర్పించబడును. Training by A.Venkat Reddy, AVR Institute of Spoken English. Cell No.8187041458.
NT-MBNR

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

PLOT FOR SALE
★ఉగాది ఆఫర్: ఫ్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

మాస్‌కాపీయింగ్‌పై అప్రమత్తంగా ఉండాలి

- **పరీక్షాకేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈవో**

పాలెంలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఈవో రమేశ్

బిజినేపల్లి, మార్చి 29 : బిజినేపల్లిలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలతోపాటు ఆల్ సెయింట్స్ మోడల్ స్కూల్, పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం జరిగిన పదో తరగతి బయోసైన్స్ పరీక్షా కేంద్రాలను డీఈవో రమేశ్‌కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాస్‌కాపీయింగ్ కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. పరీక్షలకు వచ్చే విద్యార్థుల కోసం తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, విద్యుత్‌సర ఫరాపై ఎలాంటి అవకతవకలు జరగకుండా ఏర్పాటు చేశారని పరిశీలించారు. ప్రతివిద్యార్థిని తనిఖీ చేసి పరీక్షా కేంద్రానికి పంపాలన్నారు. అదేవిధంగా సెల్ ఫోన్లను పరీక్షా కేంద్రాలకు అనుమతించరాదన్నారు. పాలెం పరీక్షా కేంద్రంలో 206, బిజినేపల్లి బాలికల పాఠశాలలో 170, ఆల్ సెయింట్స్ పాఠశాలలో 200 మంది పరీక్షకు హాజరయ్యారు. కాగా బిజినేపల్లిలో బాలుర ఉన్నత పాఠశాలలో మాత్రం 156 మందికి 155 హాజరుకాగా, ఒకరు గైర్హాజరయ్యారు. వీరి వెంట చీఫ్ సూపరిం టెం డెంట్ నర హరి, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ అంజయ్య తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న పది పరీక్షలు..

కల్వకుర్తి రూరల్, మార్చి 29 : కల్వకుర్తి పట్టణంతో పాటుగా మండలంలోని మార్చాల గ్రామంలోని పది పరీక్షాకేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం విద్యార్థులు బయోలజీ పరీక్షను రాశారు. 8 పరీక్షా కేంద్రాల్లో 1581మందికి 1576 హాజరుకాగా 5 మంది విద్యార్థులు గైర్హాజ ధైరని పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు ఎంఈవో శంకర్‌నాయక్ తెలిపారు.

చారకొండలో..

చార కొండ, మార్చి 29 : మండలకేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వ హిస్తున్న పది పరీక్షలు ప్రశాంతంగా కొన సాగుతున్నాయని ఎంఈవో ఝాన్సీరాణి అన్నారు. శనివారం నిర్వహించిన బయోసైన్స్ పరీక్షకు 177 మందికి అందరూ విద్యార్థులు హాజ ధైర్లు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై శంషొద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వారివెంట కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 29 : నెల్లికొండ గ్రామానికి చెందిన నిరంజన్ పాడి గేదె విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నది. కుటుంబానికి ఎంతో ఆసరాగా ఉన్న ఉపాధి దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి రైతు నిరంజన్‌ను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నేటి నుంచి కబడ్డీ పోటీలు

పెద్దకొత్తపల్లి, మార్చి 29 : మండలంలోని మరికల్ గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా మండలస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఈశ్వర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు, తృతీయబహుమతి రూ.5వేలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు మరికల్‌లో నిర్వా హక కమిటీని సంప్రదించాలన్నారు.

ఉగాదిని ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

- **కలెక్టర్ బదావత్ సంతోష్**

నాగర్‌కర్నూల్, మార్చి 29 : తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను ఆనం దోత్సవాల మధ్య సుఖసంతోషాలతో జరు పుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ జిల్లా ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శ్రీ విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగతోనే అన్ని పండుగలు ప్రారంభమ వుతాయని, కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఉగాది పండుగకు ఎంతోప్రాముఖ్యత ఉందని, కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశ యాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరూ సుఖసంతోషాలతో ముం దుకు సాగాలని కోరారు. విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలను పెట్టు కొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

పాఠశాలలో ఉగాది వేడుకలు

తిమ్మాజిపేట, మార్చి 29 : మండలంలోని వివిధ పాఠశాలలో శనివారం ఉగాది సంబురాలను నిర్వహించారు. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉగాది విశిష్టతలను వివరించారు. తెలుగువారి ఇండ్లలో షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసుకుని సేవి స్తారని, జీవితంలో కూడ షడ్రుచులు ఎదురయితాయని విద్యార్థులకు తెలిపారు. పోతిరెడ్డిపల్లి పీఎస్ పాఠశాలలో పండగగురించి తెలియజేసి, పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు అంద జేశారు. పలు పాఠశాలలో ఉగాది సంబురాలు జరిపారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయ ణజెట్టి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

పాఠశాలకు బోర్డులు అందజేసిన ఎమ్మెల్యే

ఇప్పలిపల్లిలో బోర్డులు అందజేసిన ఎమ్మెల్యే

తిమ్మాజిపేట, మార్చి 29 : మండలంలోని నేర్లపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లోని యూపీఎస్ పాఠశాలకు ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి గ్రీన్ బోర్డులను అంద జేశారు. కూచుకూళ్ల ఫౌండేషన్ ద్వారా నేర్లపల్లి పాఠశాలకు ఐదు, ఇప్పలపల్లి పాఠశాలకు రెండు బోర్డులను శనివారం క్యాంప్ కార్యాలయంలో పాఠశాల ఉపా ధ్యా యులకు అంద జేశారు.

కుటుంబాన్ని పరామర్శ

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 29 : జిల్లాకేంద్రంలో ఓ దినపత్రిక రిపోర్టర్‌గా విధులు నిర్వ హిస్తున్నశ్రీనివాస్‌బాబు కుమారుడు యోగి వర్మ ఇటీవల షటిల్ ఆ డుతూ గుండెపోటుతో మర ణించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న సీనియర్ పాత్రికేయులు పలుస విజయ్‌కుమార్, మోహన్, వెలుగు సత్యం, మల్లేశ్, ప్రదీప్, కౌన్సిలర్ రాజు తదితరులు వారి ఇంటికెళ్లి పరామర్శించారు. అదేవిధంగా శ్రీనగర్‌లోని ఏఆర్ కానిస్టేబుల్ రామస్వామి రోడ్డుప్రమాదంలో మృతి చెందడంతో శనివారం వారికుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 29 : ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అసెం బ్లీలో జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాల కేటా యింపు విషయాన్ని లేవనెత్తినందుకు టీయూడబ్ల్యూజే నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కమిటీ, ప్రెస్‌క్లబ్ సభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జర్నలిస్టులు పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు విజయ్ గౌడ్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అప్పాజిపల్లిలో చనిపోయిన నెమలిలభ్యం

తిమ్మాజిపేట, మార్చి 29 : మండలంలోని అప్పాజిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చనిపో యిన నెమలిని పోలీసులు స్వాధీనం చేసుకుని, అట వీ శాఖ అధికారులకు అప్పగించారు. గ్రామ సమీపంలోని అల్లంపల్లి గుట్ట వద్ద నెమలి చని పోయిన విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడి చేరుకొని నెమలి కలేబరాన్ని స్టేషన్‌కు తరలించారు. శనివారం ఉదయం నాగర్‌కర్నూల్ అటవీశాఖ అధికారులకు అప్పగించారు. వారు నెమలి తీసుకపోయి అంత క్రియలు నిర్వ హించారు. అయితే నెమలి ప్రమాదవశాత్తు చనిపో యిందా లేక చంపివేశారన్నది తెలియడం లేదు.

గ్రామంలో మాత్రం నెమలిని చంపివేశారని రాత్రి నుంచి ఉద యం దాక విస్తృతంగా ప్రచారం జరి గింది. అయితే ఫారెస్ట్ సెక్షన్ అధికారి చింటును ఈ విషయమై అడగగా ప్రమాదవశాత్తు నెమలి గాయపడి చనిపో యిందని, చంపిన గాయాలు లేవని తెలిపారు. చనిపోయిన నెమలి కలేబరాన్ని దహనం చేసినట్లు తెలిపారు.

కూలిన పాతమిద్దె.. తృటిలో తప్పిన ప్రమాదం

కోడేరు, మార్చి 29 : పాతమిద్దె కూలిపడటంతో కుటుం బీకులకు తృటిలో ప్రమాదం తప్పిన ఘటన కోడేరులో శుక్రవారం రాత్రి చోటు చేసుకోగా శనివారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... మండలకేంద్రానికి చెందిన కిష్టయ్య శుక్రవారం రాత్రి భోజనం అనంతరం ఎండాకాలం కావడంతో కుటుంబీకులతో ఆరుబయట నిద్రించడంతో, అర్ధరాత్రి పాత ఇళ్లు కూలిపడింది. దీంతో తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఒకవేళ ఇంట్లో నిద్రించిఉంటే మృత్యువాత పడేవారమోనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకొని ఇల్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.

ఆన్‌లైన్ కేంద్రాల్లో అధికవసూలు

బల్మూర్, మార్చి 29 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాస యోజన పథకానికి కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు మండలంలోని మీసేవ, ఆన్‌లైన్ కేంద్రాలు అధికంగా వసూలు చేస్తున్నారని మండల ప్రజలు శనివారం తెలిపారు. కుల, ఆదాయం, లోకల్ ధ్రువీకరణ పత్రాలకోసం ఆన్‌లైన్ కేంద్రాల దగ్గరికి వెళితే ఒక్కఫారంకు రూ.30 నుంచి 40 వరకు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కేంద్రాల నుంచి ధృవీకరణ పత్రాలు తీసుకుంటే రూ.20నుంచి 40 వరకు కేంద్రాల నిర్వాహకులు తీసుకోవడం జరు గతుందని తెలిపారు. ఒక్క జిరాక్స్ కాపీ రూ.4నుంచి రూ.6 వరకు నిర్వా హకులు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మండలంలో ధ్రువీకరణ పత్రాలు అధికరేట్లు అమ్మి వసూలు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సంబంధిత ఉన్నతా ధికారులు ఆన్‌లైన్, మీసేవ కేంద్రాలపైన ఫోకస్ పెట్టి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వెంటనే ధ్రువీకరణ పత్రాలకు జిరాక్స్ పత్రాలకు అధికధరలు లేకుండా సరసమైన ధరలు తీసుకునే విధంగా కేంద్రాల నిర్వాహకులకు అదేశాలు జారీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నందివాహనంపై శ్రీశైల ఆదిదంపతులు

ఉత్సవాల్లో పాల్గొన్న భక్తజనం

శ్రీశైలం, మార్చి 29 : శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు అంబరానంటుతున్నాయి. మూడోరోజైన శనివారం స్వామిఅమ్మవార్ల విశేష పూజలు జరిగినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు వైభవంగా ప్రభోత్సవం జ రిగింది. ప్రభను వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. వేల సంఖ్యలో ఉన్న కన్నడ భక్తులు ప్రభను తిలకించేందుకు పురు షులోకి తరలివచ్చారు. భక్తజనం భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను కీర్తిస్తూ ప్రభోత్సవంలో పాల్గొన్నారు. శ్రీభ్రమరాంబ అమ్మవారు మహాసరస్వతి అలంకరణలో భక్తులను కటా క్షించింది.

శ్రీశైలంలో వీరాచార్యుల విన్యాసాలు

శ్రీశైలంలో జరు గతున్న ఉగాది ఉత్సవాల్లో భాగంగా అమావాస్య రాత్రి ఘడియలు కన్నడి గులకు అత్యంత పవిత్ర మైంది. శనివారం రాత్రి శివదీక్ష శిబిరాల వద్ద ఏర్పాటు చేసిన అగ్ని గుండ ప్రవేశానికి ముందుగా వీరాచార భక్తులు శస్త్రాలను తమ కనుబొమ్మల నుంచి పొడుచుకొని సంప్రదాయాలను పాటించి శాస్త్రోక్త పూజలు చేశారు. మరికొందరు నాలుక, చంపలు,పెదవులు, చేతులు, నోటి నుండి శసాలన్ను గుచ్చుకొని అల వోకగా అగ్ని గుండ ప్రవేశం చేశారు. వివిధ రకాల వేషధార ణలతో వీరభద్రున్ని అస్త్ర, శస్త్రాలను పఠిస్తూ ఖడ్గ విన్యాసలను ప్రదర్శించారు. అనంతరం మహా శివుడిని స్మరిస్తూ ఎర్రగా మండే నిప్పుల మీద నడుచుకుంటూ వెళ్లారు. పాదయాత్రగా వచ్చి పవిత్ర పాతాళగంగలో మునిగి మల్లయ్య దర్శనం చేసుకొని, అమావాస్య రోజు అగ్ని గుండం ప్రవేశం చేయ్యడంతో వారి ఉగాది యాత్ర పూర్తవుతుందని కన్నడిగుల భక్తుల విశ్వాసం.

బైపాస్ బాధితులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి

చారకొండ, మార్చి 29 : కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మర్రిపల్లి-చారకొండ వరకు 2 కిలోమీటర్ల మేరకు చేపడుతున్న బైపాస్‌రోడ్డులో ఇండ్లకోల్పోయిన బాధితులకు ఇంటిస్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు శ్రీనివాసులు అన్నారు. శ నివారం మండలకేంద్రంలో ఏర్పాటు చే సిన సమా షంలో ఆయన మాట్లాడారు. బాధితులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే నిరు షులకు చెందిన 29మంది ఇండ్లను కూల్చేసిన అధికారులు కనీసం ప్రత్యామ్నాయం కూడా చూపలేదన్నారు. బా ధితులు 14రో జుల పాటు దీక్షలు, వివిధ రూపాల్లో ఆందో ళలు చేప ట్టిన సందర్భంగా 15 రోజుల్లో ఇంటిస్థలాలు కేటాయిస్తామని చెప్పిన అధికారులు నెలరో జులు గడుస్తున్నా ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అశో క్‌గౌడ్, మద్దినారాయణరెడ్డి, శంకరయ్య, మొగిళ్లశ్రీను, బాలయ్య పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

కొల్లాపూర్ రూరల్, మార్చి 29 : పట్టణంలోని బీసీ కాల నీకి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను శనివారం ఎంఈవో ఇమా న్యూయల్ తనిఖీ చేశారు. విద్యార్థులు క్రమంగా పాఠశాలకు రావాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరు కావడానికి తగిన చర్యలు తీసుకోవాలలన్నారు. అనంతరం పట్ట ణంలోని పరిద్యాల కాల నీలో ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థుల చదు వులో ఎలాంటి ప్రతిభ ఉందో వారితో మాట్లాడారు. అలాగే విద్యార్థుల నోట్‌బుక్స్ తనిఖీ చేశారు. రిజిస్టర్లు తనిఖీ చేసి విద్యార్థులు ప్రతిరోజూ స్కూలుకు వచ్చేటట్టు చూసుకోవాలని ఉపాధ్యా యులను ఆదేశించారు.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తి రూరల్, మార్చి 29 : మండలంలెని జిళ్నెల్ల గ్రామంలో శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందిన మధు కుటుం బాన్ని మాజీసర్పంచ్ రాములు గ్రామ నాయకులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.3వేలఆర్థికసాయం అందించి కుటుం బానికి అండగా ఉంటామన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

కల్వకుర్తి రూరల్, మార్చి 29 : ప్రభుత్వ దవా ఖానాకు వచ్చే రోగులకు మెరు గైన వైద్య సేవలందించి కల్వకుర్తి దవా ఖానపై నమ్మకాన్ని పెంచాలని ప్రభుత్వ దవాఖాన సూపరిం టెండెంట్ డాక్టర్ శివరాం అన్నా రు. శనివారం పట్టణంలోని దవాఖానలో వైద్యులు వైద్య సిబ్బందితో సమీక్షా సమా షం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దవా ఖానకు వచ్చే రోగులతో మర్యాద పూర్వకంగా మెలుగుతూ సేవలందిస్తూ ఫిర్యాదులు లేకుండా జాగ్రత్త పడా లన్నారు. డెలివరీకోసం చేరి హైరిస్క్ ఉన్నట్లయితే వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ఏమాత్రం ఆలస్యం చేయకుండా జిల్లా దవాఖానాకు రెఫర్ చే యాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ నాణ్య మైన సేవలందించాలన్నారు.కార్యక్రమంలో డాక్టర్లు యశోదబాయి, విజయ్, పాండు, ఉదయ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఇఫ్తార్ విందులో మంత్రి జూపల్లి కృష్ణారావు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి జూపల్లి

పెద్దకొత్తపల్లి, మార్చి 29 : మండలకేంద్రంలో ముస్లింల ఇఫ్తార్‌విందులో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్యప్రతా పగౌడ్, నర్సింహ,మాజీ ఎంపీటీసీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్‌లీకేజీకి బాధ్యత వహించి సీఎం రాజీనామా చేయాలి

కొల్లాపూర్ రూరల్, మార్చి 29 : సీమాంధ్ర కార్పొరేట్ విద్యా సంస్థలతో కుమ్మక్కై పదోతరగతి ప్రశ్నాపత్రం అమ్ముకున్న సీఎం రేవం తెడ్డి తనపదవికి రాజీనామాచేయాలని జిల్లా బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు శేఖర్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యాశాఖ తన వద్దే ఉంచుకున్న రివ్యూ నిర్వహించకుండా పరీనిర్వహించడం వల్లే నకిరేకల్, మంచిర్యాల, వికారాబాద్, జుక్కల్‌లో పేపర్ లీక్ జరి గిందన్నారు. సీఎం రాష్ట్రంలో ఇప్పటివరకు నాలుగు పరీక్షలు నిర్వ హిస్తే నాలుగు ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడం చూస్తుంటే విద్యాశాఖ ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుందన్నారు. పేపర్‌లీకేజీ కేసులో అసలు నిందితులను తప్పించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆయన మండిపడ్డారు.

సెలువురోజుల్లో ఎల్ ఆర్ఎస్ సేవలు